ఎంపీ రవిచంద్ర రూ.5లక్షల విరాళం

ఇనుగుర్తి, జనవరి 23: మండల కేంద్రం లో అంబేద్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవి చంద్ర గురువారం రూ.5లక్షల విరాళం ప్రక టించారు. ఆయనకు ఇనుగుర్తి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పప్పుల వెంకన్న కృతజ్ఞతలు తెలిపారు.

కంఠ మహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనకు రూ.లక్ష..

కేసముద్రం: మండలంలోని ఇంటికన్నె గ్రామంలో కంఠ మహేశ్వరస్వామి విగ్రహ ప్రతి ష్ఠాపనకు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవి చంద్ర రూ.లక్ష విరాళం అందించారు. ఆయ నకు గౌడ కులస్తులు పెద్దగాని వెంకటేశ్వర్లు, పోతుల యాకయ్య, బాల జగన్‌గౌడ్, నల మాస సందీప్, సాయి కృతజ్ఞతలు తెలిపారు.

ఎంపీ రవిచంద్రకు ఆహ్వాన పత్రం అందిస్తున్న గౌడ కులస్తులు

గ్రీన్ ఫీల్డ్ హైవే సర్వే అడ్డగింత

డోర్నకల్, జనవరి 23: మండలంలోని బొడ్రాయితండా మీదుగా నిర్మించే గ్రీన్‌ఫీల్డ్ హైవే సర్వేను తండావాసులు గురువారం అడ్డుకున్నారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే మేనేజర్ వెంక టేశ్ సర్వే చేస్తుండగా తండాకు చెందిన సుమన్, జామ్లా తాము ఇళ్లు కోల్పోయామని, నష్ట పరిహారం ఇంతవరకు అడ్డుకోగా నిలిపి వేశారు.

ఆలయం ఆవరణలో మొసలి

గంగమ్మ తల్లి ఆలయంలోకి మొసలి

గూడూరు, జనవరి 23: మండలంలోని కొల్లాపురం గ్రామంలోని గంగమ్మ తల్లి ఆల యంలోకి మొసలి వచ్చింది. స్థానికులు తెలి పిన వివరాల ప్రకారం.. గ్రామంలోని పాకాల ఒడ్డున ఉన్న ఈ ఆలయంలోకి రాత్రి మొసలి వచ్చింది. ఉదయాన్నే గ్రామస్తులు, రైతులు గుడివద్ద చూడగా పెద్ద మొసలి కనిపించింది. దీంతో హడలిపోయి ప్రజలకు సమాచారం ఇవ్వగా గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. వారు మొసలిని బంధించి పాకాలవాగులో వదిలిపెట్టారు.

కురవి: మోద్గులగూడెంలో గంటలోపే గ్రామసభ ముగిస్తున్న అధికారులు

గూడూరు : బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం

గూడూరు : అధికారులను ప్రశ్నిస్తున్న మహిళ

తొర్రూరు: వెంకటాపురంలో అధికారులు రాక ఖాళీగా ఉన్న కుర్చీలు

మరిపెడ: తాళ్లఊకల్ గ్రామ సభలో అధికారులను నిలదీస్తున్న మహిళ

మరిపెడ: మండలంలోని మూలమర్రి తండాలో ఖాళీ కుర్చీలు

పథకాలకు మేం అర్హులం కాదా?

- గ్రామ సభల్లో నిలదీసిన ప్రజలు
- లబ్ధిదారుల జాబితాల్లో కాంగ్రెస్ వారి పేర్లు
- మళ్లీ దరఖాస్తు చేసుకోవడం కాదు.. మళ్లీ సర్వే చేయాలని పలుచోట్ల డిమాండ్

మహబూబాబాద్ రూరల్, జనవరి 23 : 'ప్రభుత్వ పథకాలకు మేం అర్హులం కాదా? అని ప్రతి గ్రామ సభలో ప్రజలు అధికారులను నిలదీశారు. గురువారం మహబూ బాబాద్ పట్టణంలో నిర్వహించిన గ్రామ సభల్లో ప్రతి చోటా అధికారులతో ప్రజలు వాగ్వాదానికి దిగారు. పార్టీ నాయకులు చెప్పిన వారిని ప్రభుత్వ పథకాలకు ఎంపిక చేశారని ఘర్షణకు దిగారు. దర్గాతండా గ్రామ సభలో అర్హుల జాబితా చదువుతుండగా లోకల్‌లో ఉండే తమ పేర్లు లేవని హైదరాబాద్, వరంగల్‌లో స్థిరపడినోళ్ల పేర్లు ఎలా వస్తాయని అధికారులను ప్రశ్నించారు. మళ్లీ సర్వే చేసి అర్హులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. జంగి లికొండలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి ఉ పాధి హామీ పనికి పోని వారిని ఎలా ఎంపిక చేస్తారని అధికారులతో వాగ్వాదానికి దిగారు.

'వచ్చేది లేదు.. ఇచ్చేది లేదు'

కురవి: మండలంలోని మోద్గులగూడెంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పేర్లు చదవగా అర్హుడినైన తన పేరు ఎందుకు లేదని గునిగంటి భద్రయ్య అధికారులను నిల దీశారు. ఈ క్రమంలో మరికొందరు వాగ్వాదానికి దిగారు. మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు చెప్పగా 'వచ్చేది లేదు.. ఇచ్చేది లేదు' అని మండిపడ్డారు. ఉదయం 9.26 ప్రారంభమైన గ్రామసభ 10.11 గంట లకే పూర్తయినట్లు అధికారులు ప్రకటించి వెళ్లిపోయారు. సూరతండాలో యువకుడు అజ్మీరా భాస్కర్ మళ్లీ అప్లికే షన్ పెడితే చెత్తబుట్టలో వేస్తారా? అని నిలదీశారు. 'గుంట భూమి లేదు.. నిలువ నీడ లేదు.. నా పేరు రాక పాయే' అంటూ స్థానికులు అజ్మీరా వెంకన్న, తేజావత్ మోతీలాల్, అజ్మీర లావణ్య వీరన్న, తేజావత్ అగ్గిరాం, కల్పన ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌కు బతుకుదె రువు కోసం వెళ్లాం.. రేషన్‌కార్డులో కూడా పేరు రాలేదని అజ్మీరా లావణ్య ఆవేదన చెందింది. కాగా, సీరోలు మండలం కాంపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల జాబితా చదవగా, బీఆర్ఎస్ నాయకుడు పెద్ది వెంకన్న నిరుపేదలకు అన్యాయం చేశారని, అధికారుల సర్వే తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కాంగ్రెస్ నాయకులు వాగ్వాదా నికి దిగారు. పోలీసులు ఇరువర్గాలను సముదాయిం చారు. తుల్స్యాతండాలో అర్హులకు అవకాశంలేదంటూ బాలు నాయకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

'అధికార పార్టీ వారినే ఎంపిక చేయడం ఏమిటి?'

గూడూరు: మండల కేంద్రంలో లబ్ధిదారుల జాబితా లో పేర్లు గ్రామ కార్యదర్శి అశోక్ చదువుతుండగా కొందరు తమ పేర్లు రాలేదని ఆగ్రహించారు. అధికారులు అర్హులందరికీ పథకాలు అమలు చేస్తామని చ్పగా, అక్కడే ఉన్న బీఆర్ఎస్ మండల కార్యదర్శి నూకల సురేందర్, పట్టణ అధ్యక్షుడు చీదురు వెంకన్న, జిల్లా నాయకుడు వాంకుడోత్ కఠార్‌సింగ్ గతంలో ప్రజాపాలన పేరుతో పేదలు దరఖా స్తులు చేసుకు న్నారని, అధి కార పార్టీకి చెందిన వారినే ఎంపిక చేయడం ఏమిటి? అని ప్రశ్నించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ నాయకులు వాగ్వాదానికి దిగారు. అక్కడే ఉన్న సీఐ సూర్యప్రకాశ్, ఎస్సై గిరిధర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది శాంతింపజేసి, సభ కొనసాగేలా చర్యలు తీసుకున్నా గ్రామసభ అర్ధాంతరంగా ముగిసింది.

ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి స్వగ్రామంలో ఆగ్రహం

తొర్రూరు: పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, అత్త ఝాన్సీరెడ్డి స్వగ్రామం చర్లపాలెం గ్రామ సభలో గురు వారం అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల కేటాయింపులో అర్హు లకు అన్యాయం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికే ప్రయోజనం చేకూరేలా జాబితా తయారు చేశారని మండిపడ్డారు. కాగా, కాంగ్రెస్ పార్టీ నాయకు లతో పంచాయతీ కార్యదర్శి రహస్యంగా సమావేశమై మాట్లాడటం గ్రామస్తులను కోపానికి గురిచేసింది. తలుపు తీయాలని వారు కోరినా తీయకపోవడంతో ఆగ్ర హించారు. గ్రామంలో సుమారు 800 మందికిపైగా అర్హులు ఉన్నా 330 మందికే ఇళ్లు మంజూరు చేయడంపై గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రేషన్‌కార్డు ల్లోనూ 10శాతం మందికే మంజూరు చేశారని, ఇది సరి కాదని పేర్కొన్నారు. ఎంఈఓ బుచ్చయ్య, ఏఈఓ ఆమని, ఆర్ఐ అశోక్ పాల్గొన్నారు. కాగా, తొర్రూరు మండలం వెంకటాపురం గ్రామ సభకు ప్రజలు వచ్చిన ప్పటికీ, ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అధికారులు వెళ్లిపోయారు.

తాళ్లఊకల్‌లో ఖాళీ కుర్చీలు

మరిపెడ: మండలంలోని తాళ్లఊకల్‌లో ఇందిర్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డుల జాబితాలో పేర్లు లేక పోవడంతో ప్రజలు అధికారులతో వాగ్వాదానికి దిగారు. అర్హుల పేర్లు లేకుండా అధికారులు ఇష్టానుసారంగా అధి కారపార్టీ నాయకులు చెప్పిన పేర్లు జాబితాలో జోడిం చారని మండిపడారు. మూలమర్రి తండాలో నిర్వహి స్తున్న గ్రామసభలో ఖాళీ కుర్చీలతో వెలవెలబోయాయి.

'ఇళ్లు వచ్చినోళ్లకే మళ్లా ఇళ్లా?'

నర్సింహులపేట: 'గతంలో ఇళ్లు వచ్చినోళ్లకే మళ్లా ఇళ్లు.. వ్యవసాయ భూములు ఉన్నవారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ధనవంతులకే రేషన్‌కార్డులు వచ్చాయి. మా లాంటి గరీబోళ్లకు పథకాలు రావా?' అంటూ గ్రామస భలో అధికారులను ప్రజలు నిలదీశారు. మండలంలోని ముంగిమడుగు, బక్కతండా, వంతడపల, గోపతండా గ్రామసభల్లో ఇళ్లు, రేషన్‌కార్డులు, ఆత్మీయభరోసా జాబి తాల్లో పేర్లు లేనివారు గొడవకు దిగారు. చనిపోయిన వారికి రేషన్‌కార్డులు వచ్చాయని ఆరోపించారు. ఇండ్లు వచ్చిన వారికే మళ్లా పేర్లు వచ్చాయని, కొందరు నచ్చిన వారి పేర్లు రాయించారని ఆరోపించారు.

బయ్యారం: బాలాజీపేటలో నిలదీస్తున్న మహిళ

కురవి: హైదరాబాద్ నుంచి వచ్చినట్లు చెబుతున్న సూరతండా యువతి అజ్మీరా లావణ్య

తొర్రూరు: చెర్లపాలెంలో అధికారులపై గ్రామస్తుల ఆగ్రహం

'ఉన్నోళ్లకేనా.. బీదోళ్లకు వద్దా?'

పెద్దవంగర: 'ఇదేం ప్రభుత్వం.. ఇదేం న్యాయం.. ఉన్నోళ్లకే మళ్లీ అన్ని పథకాలా? బీదోళ్లకు వద్దా? అంటూ అధికారులతో ప్రజలు వాగ్వాదానికి దిగారు. గురువారం మండల కేంద్రంలో అధికారులపై మండిపడ్డారు. తనకు ఇందిరమ్మ ఇల్లు కావాలని ఓ మహిళ.. తనకు ఏ ఒక్క పథకం ఇప్పటి వరకు రాలేదని ఓ వృద్ధుడు అధికారు లకు తెలియజేశారు. ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసాలో అన్ని తప్పిదాలేనని, నిరుపేదల పేర్లు లేవన్నారు. ఎంపీడీవో వేణుమాధవ్, తహసీల్దార్ మహేందర్, ఏవో స్వామి, ఆర్ఐ లష్కర్, ఏపీవో యాకయ్య పాల్గొన్నారు.

జాబితాల్లో అనర్హుల పేర్లు

డోర్నకల్: మండలంలోని పెరుమాండ్ల సంకీసలో ఉపాధి హామీ పనిచేయని వారి పేర్లు ఇందిరమ్మ ఆత్మీ య భరోసా జాబితాలో ఉండటంతో గ్రామస్తులు అధికారు లను నిలదీశారు. కాంగ్రెస్ నాయకుల కుటుంబాలకే ప్రభుత్వ పథకాలు ఇస్తున్నారని వాగ్వాదా నికి దిగారు. ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో ఇళ్లు ఉన్న వారి పేర్లు ఉన్నాయని మండిపడ్డారు. తెల్లబండ తండాలో రైతు భరోసా పథకంలో తమకు అన్యాయం జరిగిందని రెవెన్యూ అధికారులను నిలదీ శారు. కస్నా తండాలో ఇంది రమ్మ ఇళ్ల జాబితాలో అర్హుల పేర్లు లేవని ప్రజలు అధికారు లతో వాగ్వాదానికి దిగారు.

'కూలీలకు అన్యాయం చేశారు'

దంతాలపల్లి: మండలం లోని దాట్ల, పెద్దముప్పారం, రేపోణి, లక్ష్మీపురం గ్రామస భల్లో పోలీసు బందోబస్తు నడుమ గ్రామ సభలు కొనసాగాయి. భూమి ఉన్నప్ప టికీ ఆత్మీయ భరోసా పథకానికి ఎంపిక చేసి, నిరుపేద కూలీలకు అన్యాయం చేశారంటూ అధికారులను నిలదీ శారు. తహసీల్దార్ చంద్రరాజేశ్వర్, ఎంపీడీవో వివే క్‌రాం, ఏవో వాహిని పాల్గొన్నారు.

'ఆత్మీయ భరోసా' జాబితా రద్దు చేస్తూ తీర్మానం

బయ్యారం: మండలంలోని బాలాజీపేటలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, ఆత్మీయ భరోసా విషయంలో అధికా రులకు ప్రజలకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. జాబి తాల్లో అర్హులైన లబ్ధిదారుల పేర్లు లేవని, సర్వే సరిగా చేయలేదని తెలిపారు. ఉపాధి హామీ పనికి వెళ్లని నిరుపే దలు ఆత్మీయ భరోసాకు ఎందుకు అర్హులు కారని ప్రశ్నిం చారు. జాబ్ కార్డులకు దరఖాస్తు చేసుకుంటే మంజూరు చేయటం లేదని ఆగ్రహం వ్యకం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో కాంగ్రెస్ నాయకుల పేర్లే ఉండగా, వారికే ఇస్తారా? అంటూ ప్రశ్నించారు. మళ్లీ సర్వే చేయాలని ప్రజలు పట్టుపట్టారు. కొందరు అర్హుల పేర్లు రాని మాట వాస్తవమేనని, దరఖాస్తు ఇస్తే వారి పేర్లు నమోదు చేస్తా మని చెప్పారు. గంట సేపు అధికారులతో వాగ్వాదానికి దిగడంతో పోలీసులు సముదాయించారు. ఇర్సులాపు రంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో 82 మంది పేర్లు ప్రకటించగా పది శాతం మందే అర్హులు ఉన్నారని మళ్లీ సర్వే చేయాలన్నారు. జాబితా రద్దు చేస్తూ తీర్మానం చేయాలని పట్టుపట్టడంతో అధికారులు అంగీకరించారు. వెంకట్రాంపురంలో కాంగ్రెస్ నాయకులనే ఇందిరమ్మ ఇళ్ల అర్హులుగా గుర్తించాని, అర్హులను గుర్తించకపోవడంపై ప్రజలు అధికారులను ప్రశ్నించారు. తహసీల్దార్ విజయ, ఎంపీడీవో విజయలక్ష్మీ, ప్రత్యేక అధికారులు శ్రీజ, లక్ష్మ న్‌నాయక్, సువత్సలారెడ్డి పాల్గొన్నారు.

'అర్హులకే అన్యాయమా?'

ఇనుగుర్తి: మండల కేంద్రంలో పథకాల్లో అర్హులకే అన్యాయం చేస్తారా? అంటూ అధికారులను ప్రజలు ప్రశ్నించారు. దీనిపై అడిగిన బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డిను ఎస్సై మురళీధర్ రాజ్, పోలీసులు అడ్డుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో అర్హుల పేర్లు లేకపోవ డంతో ఇనుగుర్తి మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి అధికా రులను నిలదీశారు. అర్హుడినైనప్పటికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితాలో తన పేరు లేదని ఓ వృద్ధు డు జాబ్‌కార్డు చూపుతూ అధికారులను నిలదీశాడు. చిన్ననాగారంలో పథకాల్లో అనర్హుల పేర్లు ఉండటంపై ప్రజలు ఆగ్రహించారు.

డోర్నకల్: తెల్లబండ తండాలో గ్రామ సభలో రెవెన్యూ అధికారులను నిలదీస్తున్న ప్రజలు

దంతాలపల్లి: దాట్లలో అధికారులను నిలదీస్తున్న ప్రజలు

'మాకొద్దు ఈ పంచాయతీ కార్యదర్శి'

నెల్లికుదురు: మండలంలోని వస్రాంతండాలో అధికా రులు చదివిన జాబితాలో అర్హుల పేర్లు ఎందుకు లేవని ప్రజలు ప్రశ్నించారు. రిజక్ట్ చేసిన వారి లిస్ట్ ప్రదర్శించా లని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రతినిధులు చెప్పిన పేర్లను జాబితాలో పొందుపరిచారంటూ ఆరోపించారు. గ్రామసభలో ఇల్లు కోసం దరఖాస్తు చేసుకుంటే ఫారాన్ని పంచాయతీ కార్యదర్శి తన ముందే పడేశాడంటూ ఓ వ్యక్తి ఆగ్రహం వ్యక్తం చేశాడు. పంచాయతీ కార్యదర్శి అక్రమాలకు పాల్పడి అనర్హులతో జాబితా సిద్ధం చేశా డని, ఈ పంచాయతీ కార్యదర్శి తమకు వద్దంటూ గ్రామ స్తులు తీర్మాన లేఖను గ్రామ ప్రత్యేకాధికారికి అందజే శారు. ప్రత్యేక అధికారులు తహసీల్దార్ కె.రాజు, ఎంపీ డీవో డీ.బాలరాజు, డీటీ తరంగిణి, ఎంపీవో పద్మ, ఎంఏవో యాస్మిన్ పాల్గొన్నారు.

మన్నెగూడెంలో ఘర్షణ

చిన్నగూడూరు: మన్నెగూడెంలో రేషన్‌కార్డుల లబ్ధి దారుల జాబితాలో అనర్హుల పేర్లు ఉన్నాయంటూ బీఆర్ ఎస్ నాయకులు అధికారుల ముందు అభ్యంతరం తెలి పారు. ఈ క్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ జరిగింది. స్థానిక కాంగ్రెస్ నాయకుడు ఒక రు బీఆర్ఎస్ నాయకుడిపై చేయిచేసుకున్నాడు. ఇరు పార్టీల కార్యకర్తలు ఒకరిపై ఒకరు చేయి చేసుకోగా ఘర్షణ పెరిగింది. పోలీసులు గొడవ సద్దుమనిగేలా చేయగా గ్రామసభ కొనసాగింది.

కాంగ్రెస్ నాయకులకే ఇళ్లు

గార్ల: చిన్న కిష్టాపురంలో ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో కాంగ్రెస్ నాయకుల పేర్లే ఉన్నాంటూ అధికారులను ప్రజలు నిలదీశారు. అర్హులైన వారికి ఇవ్వకుండా కాంగ్రెస్ నాయకులకు కేటాయించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు వచ్చి ప్రజలకు సర్ది చెప్పారు.

మహబూబాబాద్ రూరల్: తమ పేర్లు లేవని అధికారులతో దర్గాతండావాసుల వాగ్వాదం

నర్సింహులపేట: గోపతండాలో అధికారులను నిలదీస్తున్న యువకుడు

బయ్యారం: ఇర్సులాపురంలో అధికారులను ప్రశ్నిస్తున్న ప్రజలు

ఇనుగుర్తి: బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్‌రెడ్డిని వారిస్తున్న ఎస్సై

నెల్లికుదురు: వస్రాంతండాలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను

★ వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీ లో పనిచేయుటకు కంప్యూటర్ MS OFFICE, WORD, EXCEL ఆపరేటింగ్ లో డిగ్రీ అర్హతతో తెలుగు & ఇంగ్లీష్ TYPE Writing లో అనుభవం కలిగిన మహిళలు/ పురుష అభ్యర్థులు మరియు ఆఫీసులో పనిచేయుటకు ఆఫీస్ బాయ్స్ అర్జెంటుగా కావలెను. సంప్ర :9866160555
NTW-326584

★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327009-All

LOSS OF PASSPORT
★I, KALLEM MOHAMMED S/o. Saleem, R/o H.No. 11-23-1242, Telecom Colony, L.B.Nagar, Warangal City & District, I have lost my original Passport bearing No. E4966294 while travelling in an auto-rickshaw from Pochammamaidan to L.B. Nagar, Warangal. If anyone is found, please inform me above address and Cell: 9490670307.
NTW-000

CHANGE OF NAME
★I, SAYEED SHAHEEN SULTANA (Old Name) R/o. H.No.22-7-16, Gouthami Nagar, Doctors Colony-I, Warangal Dist, T. S, have Changed my name from SAYEED SHAHEEN SULTANA to SYEDA SHAHEEN SULTANA (New Name) W/o.SYED FAHEEM.
NTW-6037

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

బీఆర్ఎస్ పాలనలో సుందరంగా మానుకోట

- మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్
- మున్సిపల్ పాలకవర్గానికి ఘన సన్మానం

మహబూబాబాద్ రూరల్, జనవరి 23: బీఆ ర్ఎస్ పాలనలో మానుకోటను సుందరంగా తీర్చిదిద్దినట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు. గురువారం పట్టణంలోని పీఏ స్ఆర్ కన్వెన్షన్‌లో మున్సిపల్ పాలకవర్గం సన్మాన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. తొలి సీఎం కేసీఆర్ పాలనలో జిల్లా చేసి అన్ని హంగులతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. మెడికల్ కళాశాల, ఇంజినీ రింగ్ కళాశాల, హార్టికల్చర్ కళాశాల తీసుకువచ్చి నట్లు తెలిపారు. కలెక్టర్, ఎస్పీ, ఇతర ఆఫీసు లన్నీ ఒకేచోట నిర్మించారని చెప్పారు. గ్రామాల్లో ప్రజలకు కావాల్సిన అన్ని వసతులు కేసీఆర్ కల్పించారని అన్నారు. మాజీ ఎంపీ మాలోత్ కవిత మాట్లా డుతూ ఈ ప్రాంత అభివృద్ధికి కేసీ ఆర్ అనేక నిధులు కేటాయించటం వల్లే మానుకోట అందంగా తయా రైందని, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యపై దృష్టి పెట్టాలన్నారు. మున్సిపల్ పాలకవర్గ సభ్యులను స్థానిక నాయకులు, డాక్టర్లతో కలిసి ఘనంగా సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, కౌన్సి లర్లు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లను సన్మానిస్తున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ కవిత

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య

గ్రామసభల ముసుగులో కాంగ్రెస్ నాయకుల ఎంపిక

బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐలయ్య

పెద్దవంగర, జనవరి 23: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభలు నామమాత్రమేనని, వాటి ముసుగులో కాంగ్రెస్ నాయకులను ఎంపిక చేశా రని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. గురు వారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను గ్రామస భల్లో అర్హుల జాబితా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రజల సమక్షంలో అర్హుల జాబితా ప్రకటించకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంగచాటుగా చెప్పి పేర్లతో జాబితా తయారు చేస్తే అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. గ్రామసభల్లో ప్రజల నిరసనలు గమనించి అర్హులకు అవ కాశం కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రజాపాలనలో మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్న వారికి న్యాయం చేయకుండా, భూముల వివరాలు శాటి లైట్ ద్వారా, ఆన్‌లైన్‌లో వచ్చాయని ప్రభుత్వ అధికారులు చెప్పడం విడ్డూ రంగా ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను మోసం చేయడానికే తప్ప.. లబ్ధిదారులను ఎంపిక చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదన్నారు. బీఆర్ఎస్ నాయకులు సోమనర్సింహారెడ్డి, సంజయ్‌కుమార్, వెంకన్న, సుధీ ర్‌కుమార్, పటేల్‌నాయక్, రాజేందర్, ముజీబుద్దీన్, వెంకట్‌రెడ్డి, బుజ్జమ్మ, విజయశ్రీనివాస్, రాము, యాకయ్య, భిక్షపతి, శ్రీను, అనుదీప్, రవి, స్వామి, నివాస్ పాల్గొన్నారు.

'స్థానిక సంస్థల ఎన్నికల కోసమే డ్రామా'

గూడూరు, జనవరి 23: స్థానిక సంస్థల ఎన్నికల కోసమే గ్రామ సభల పేరుతో కాంగ్రెస్ పార్టీ డ్రామా ఆడుతున్నదని బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి నూకల సురేందర్ విమర్శించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో మాయమాటలతో అధికారంలోకి వచ్చి, జనా లతో ఓట్లు వేయించుకుని మోసం చేశారని, ఇప్పుడు ఈ ప్రభుత్వంపై జనాలకు క్లారిటీ వచ్చిందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల పేరుతో మరో మోసానికి కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపనుందని, ప్రజలు ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని తెలిపారు. నాయకులు చీదురు వెంకన్న, కఠార్‌సింగ్, రహీం, కిషన్, బోడ ఎల్లయ్య, వెంకన్న, రాములు, హరీశ్ పాల్గొన్నారు.


గూడూరు : సమావేశంలో మాట్లాడుతున్న నూకల సురేందర్

బాధిత కుటుంబానికి రెడ్యా పరామర్శ

మరిపెడ, జనవరి 23: మండలంలోని ఎల్లంపేటలో బాధిత కుటుంబానికి డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ గురువారం పరామర్శించారు. మృతుడు దొంతు నారాయణ భౌతిక కాయంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకులు అంబరీష, సాయిబాబా, గండి పరమేశ్, వీరన్న ఉన్నారు.

వాడీవేడిగా మున్సిపల్ సమావేశం

వార్డులకు నిధులు కేటాయించలేదని బహిష్కరించిన కౌన్సిలర్లు

మున్సిపల్ సమావేశం నుంచి బయటకు వెళ్తున్న కౌన్సిలర్లు

మహబూబాబాద్ రూరల్, జనవరి 23 : మున్సిపల్ సాధారణ సమా వేశం గురువారం వాడీవే డిగా సాగింది. కౌన్సిలర్లు తమ వార్డుల్లో సమస్యలు, అభివృద్ధి పనుల గురించి ఉదయం 11 గంటలకు వివరించారు. జనరల్ ఫండ్ నుంచి వార్డుకు రూ.5లక్షల చొప్పున పట్టణంలో ఉన్న 36 వార్డులకు నిధులు కేటాయిస్తూ గత మున్సిపల్ సమావే శంలో తీర్మానం చేసినప్పటికీ మినిట్స్ బుక్‌లో రాయలేదని కౌన్సిలర్లు సూర్ణపు సోమయ్య, అజయ్‌సారథి సభ దృష్టికి తీసు కువచ్చారు. మున్సిపల్ కమిషనర్ రవీందర్ స్పందిస్తూ ప్రస్తుతం మున్సిపాలిటీలో జన రల్ ఫండ్ లేవని, ఉన్న నిధులు పారిశుధ్య పనులు, వాహనాల డీజిల్, కార్మికుల వేతనా లకు సరిపోతున్నాయని, ప్రతి వార్డుకు నిధులు కేటాయించటం సాధ్యం కాదని పేర్కొన్నారు. తీర్మానం చేసినందున జనరల్ ఫండ్ నుంచి నిధులు కేటాయించాలని కౌన్సి లర్లు పట్టుబట్టారు. దీంతో కమిషనర్ ఒక్కసా రిగా సమావేశం నుంచి బయటకు వెళ్లిపో యాడు. సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ గతం లోనూ అనేక అభివృద్ధి పనులు చేయడం జరి గిందని, ప్రస్తుతం మున్సిపాలిటీలో ఆర్థిక భారం ఎక్కువగా ఉందని, ప్రభుత్వ నిధులు ఏమీ లేవని, ఈనెల 26తో పదవీ కాలం పూర్తవుతున్నందున నిధుల మంజూరు కోసం తీర్మానం చేయాలని, జనరల్ ఫండ్‌కు నిధులు వచ్చిన తర్వాత కేటాయించి పనులు చేసేలా చూడాలని అన్నారు. అయినప్పటికీ మున్సిపల్ కమిషనర్ అదే రీతిలో వ్యవహరిం చగా కౌన్సిలర్లు అందరూ సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు. నిధుల కేటాయిం పులో మున్సిపల్ కమిషనర్ వ్యవహార శైలి కారణంగా కౌన్సిలర్లు బయటకు వెళ్లారని, ఈ సాధారణ సమావేశాన్ని బహిష్కరించినట్లు మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి ప్రకటిం చారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

క్రికెట్ విజేత ఖమ్మం

మహబూబాబాద్ రూరల్, జనవరి 23 : మానుకోట ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారంరోజులుగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల ఫొటో, వీడి యోగ్రాఫర్లకు పట్టణం లోని ఎన్టీఆర్ స్టేడియం లో క్రికెట్ పోటీలు నిర్వ హించారు. గురువారం ఫైనల్స్‌లో ఖమ్మం, ఇల్లందు టీమ్‌లు తలప డగా ఖమ్మం టీమ్ విజే తగా నిలిచింది. విజేత టీమ్‌కు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ చేతులమీదుగా బహుమ తులు అందజేశారు. రెడీన్ కలర్ ల్యాబ్ డైరె క్టర్లు రామ్ లక్ష్మణ్, తోట సుభాష్, బాబు రావు, బంటి కిషోర్ వేణు పాల్గొన్నారు.

విజేత టీమ్‌కు బహుమతి అందజేస్తున్న ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్